ఆంధ్రభూమి వివిధవార్తాసంపుటి

ఆదివారం 29-1-1967

డాక్టర్

ప్రకృతి ప్రశాంతంగా ఉంది అప్పుడప్పుడే మేల్కాంచిన పక్షులు తమ ఆహారాన్వేషణకై తమగూళ్లను సంతానాన్ని వదిలి వాటికి ధైర్యం చెప్పి బయలు దేరాయి. అప్పటికప్పుడే చీకటిని వెలుతురు కప్పేస్తున్నది కష్టజీవులు తమతమ పనులకు బయలుదేరారు. వారికి రాత్రి లేదు, పగలు లేదు, పండగలు లేవు పబ్బాలు లేవు, సంతోషము లేదు, దుఃఖము లేదు, వీరేసినలైన కష్టజీవులు. చెట్ల ఆకుల మీద మంచు బిందువులు పడి మెరుస్తున్నాయి. వాటి శాఖలకి మొగ్గలు చలించి విచ్చుకోటానికి సిద్ధంగా వున్నాయి. తెల్లవారుతుంది ప్రొద్దుగూకుతుంది, ఇది ప్రకృతి యొక్క లక్షణం, మన కొరకు ఒక రోజు తిరగమన్నా, ఒకరోజు ముందుకుపొమ్మన్నా అది మన మాట వినకుండా ఇది మా డ్యూటీ అని నవ్వుకుటూ తమ పనిని కాము నిర్వహిస్తాయ్.

కానీ! తన బ్రతుక్కి ఒక దారంటూ లేదు, ఎవరి కొరకు తమ బ్రతకటం! ఏది చూచుకుని తాను సంతోషించడం! మనిషైన తర్వాత "వాది" అనే దొకటుంటుంది. కానీ, తనకి మాత్రం "వాది" అనే దానికి నోచుకోలేదు. వాది అని తనెప్పుడయితే అనుకుంటుందో. అప్పుడే ఆఁ! అది వాది అంటూ యింకొకరు తన్నుకు పోతారు. వాది అని పేరేదైతే అనుకున్నానో ఆ వస్తువుని. అది వాదురదృష్టం, ఒకరినని లాభం లేదు. ఇలాంటి వేళ వాలాంటి దురదృష్టవంతులకి ఒక పండగ వంటి రోజు. కొద్ది సేపన్నా అనుభవించినవి మరచిపోవచ్చు తల్లిఒడిలోని చిన్నపిల్లలా

రత్నప్రభ అందమైనదే కోలముఖం చిన్నమూతి, పెద్ద పెద్ద కళ్లు, కానీ, ఆ కళ్ల క్రింద ఎంత ఆవేదన దాగిఉందో ఆ దేవుడికే తెలియాలి ఎదుటివారు చూడగానే ఆకర్షించే 'పర్సనాలిటీ', కానీ ఆ 'పర్సనాలిటీ' వలన లాభమేమిటి? అందరూ మోసం చేయడమే. సన్నగాపొడవుగా ఎరగా వుండేరత్నలో అంతఆవేదన వుందంటే ఎవరూ నమ్మరు. బయటికికూడా అలా కనిపించదు.

"అమ్మా రత్నా!" అంటూ అన్నపిలిచిన కొద్దిసేపటివరకునినపడలేదు, కిటికీ దగ్గరనుచునిబయటి సౌందర్యాన్ని తిలకిస్తున్న రత్నకి పులికిపడి ప్రక్కకి చూచిన రత్నకి అన్నమురళి కనుపించాడు. అప్పుడే లేచినట్టున్నాడేమో మొహమంతా పీక్కుపోయినట్టుంది అన్నని చూస్తున్న రత్నకి జాలివేసింది.

"అన్నయ్యా! ఏమిటింత ప్రొద్దున్నే లేచావు ఏదన్నా పనిమీద వెళ్లాలా?"

"అవునమ్మా, కమల్ ఏదో వుద్యోగం ఉందనీ. అతను తనకు తెలుసనీ యివ్వాళ రమ్మన్నాడు. ట్రై చేస్తానన్నాడు. మన జీవితమే కష్టజీవితము. మనము పుట్టిందే యిందుకు. అనవసరంగా యింత చిన్నతనంలో నీకెన్ని కష్టాలమ్మా! నిన్ను చూస్తూవుంటే వాకెంత బాధగా వుందో చెప్పలేనమ్మా! హాయిగా సంతోషంగా ఉండవలసిన నీ బ్రతుకు యిలాఉందమ్మా. ఫరవాలేదు, ఎప్పటికైనా వాసరే నువ్వుఒకింటిదానివైతే చూచి సంతోషిస్తాను, పైన అమ్మ కూడాసంతోషిస్తుంది. ఫరవాలేదమ్మా, ఎప్పటికయినామనము బాగుపడతాము" అంటూ కళ్లొత్తుకున్నాడు మురళి.

"అన్నయ్యా! అంతబాధపడతావెందుకు, మనకొరకేకదా యీకష్టమంతా నా గురించి అంతబెంగ ఎందుకు? అమ్మ కిచ్చిన మాటప్రకారం చెల్లి నీ తమ్ముణ్ణి పైకి తీసుకురావలసిన బాధ్యత మన మీదుందికదా అన్నయ్యా వారి పని తరువాతేమనసంగతి అయినాయిప్పుడు మనకేమిటి తక్కువ? ఆ గొప్పవారి కన్నా వెయ్యిరెట్లు ఆనందంగా వున్నాము. ఈ జీవితమే సంతోషంగా వుందన్నయ్యా. మనము కేవలము వాళ్లిద్దరికొరకే పుట్టాము వాళ్ళు కాస్త పెద్దవాళ్లయి వాళ్ల కడుపునకు కాళ్లు సంపాదించుకునేంత పరిస్థితివస్తే, యికమనకికావలసిందేముందన్నయ్యా"

"అవునమ్మా అంతకన్నా కావలసిందేముంది! అయితె దేవుడి దయవల్ల యివాళ ఆ ఉద్యోగంవస్తె మనం చాలా అదృష్టవంతులం."

"మనకికాకపోతే మరింకెవరికి వస్తుందన్నయ్యా. నీకన్నా తెలివితేటలుగల వాళ్లెవరు? మనము ధనములో వెనకపడ్డాము కానీ, మనకేమిటన్నాయ్ తక్కువ?"

"అవునమ్మా! నీకు తెలిసిందితే డబ్బుతోనే వుంది యీ ప్రపంచం. డబ్బులేనివాళ్లు ఈ ప్రపంచంలో సకుపులతో సమానం. ఎవరినోటవిన్నా అదే డబ్బూ! డబ్బూ! డబ్బూ!!! ఒకటేపాట వాడు వెనక ఎన్ని ఘోరాలన్నా చెయ్యనీ ఎన్ని అత్యాచారాలన్నా చెయ్యనీ, ఏ విధంగానన్నా సంపాదించని వాడు డబ్బుకలవాడు అంటే దేవుడితో సమానం. ఇది ప్రపంచ లక్షణం నికర్థం కాదమ్మా!"

"ఈ బాధలన్నీ కొంచెంసేపు మర్చిపో అన్నాయ్! త్వరగా యెక్కడికో వెళ్లాళ్ళన్నావు తొందరగా వెళ్లు!"

"అప్పుడే పైమవ్వలేదులే! మాలనూ టర్ణ్ నూ తొందరగాపంపించు, ఇవ్వాళ వాళ్ల కాలేజీలో ఏదో ఉందన్నారు."

"అలాగే అన్నయ్యా!"

ఇదే పేదవాళ్లింట్లో నిత్యమూ జరిగేది

* * * *

మాలా! మీ అక్కయ్య ఉందా? అంటూ లోపలికి వచ్చాడు కమల్ బాబు

కూర్చోండి పిలుస్తాను. అంటూ కాలేజీకి తయారైన మాల మల్లీ లోపలికి వెళ్లింది అక్కయ్యా! నాకు పైమయింది నేవెళుతున్నా."

"అలాగే మాలా. కాలేజీ వదలగానే ఎక్కడికీ వెళ్లకుండా ఇంటికి వచ్చెయ్

పొందూరు మహేంద్రమణి

అంటూ చెల్లెలి వెనకే బయటికి వచ్చింది రత్నప్రభ.

"రత్నా! చాలా బిజీగావున్నట్లున్నావ్?"

'మా బ్రతుకే ఒక బిజీ. అంతకన్నా యింకొక బిజీయెందుకు?" అంది నిరాశగా ఎదురుగావున్న కమల్ బాబుతో.

నవ్వుతూ. 'ఇవాళేదో వేదాంతంలోకి దిగావన్నమాట! నువ్వెలావున్నా అందంగానే వుంటావునుమా! అవును కానీ నీకొక శుభవార్త చెప్పటానికి వచ్చాను, విని ఎంత సంతోషిస్తావో చూస్తా!..... మా నాన్న వాళ్లు నాకు పెళ్లిచెయ్యబోతున్నారు!"

అదిరిపడితలెత్తింది రత్నప్రభ. అదేదీ గమనించలేదు కమల్ బాబు." చూస్తా నెలతనేలావుంటుందో!"

"కమల్" బాధగా అరిచింది.

"ఏమయింది రత్నా? అంటూ ఆదుర్దాగా దగ్గరకి వచ్చాడు.

ప్రక్కకి అరుగుతూ. ఏమీకాలేదు. అక్కడే ఉండండి దగ్గరకురావద్దు."

"ఏమిటి రత్నా! ఇవాళిలా ఉన్నావు ఒంట్లో సరిగాలేదా? ఇప్పటి దాకా బాగా నేవున్నావే?"

"అవును. మీకిలాంటివేమి కనిపిస్తాయ్. ధనముంది కానీ తెలివిలేదు. ఇతరుల్ని మోసంచేయడం తెలుసుకానీ వాళ్ల మనుల్ని అర్థంచేసుకోలేరు. మీకు కావలసింది డబ్బు. అది తెలుసుకోలేకపోయాను. పిచ్చిదాన్ని. పువ్వుల్ని కోసేటప్పుడు పువ్వుక్రింద ముళ్లుంటాయని గుర్తించలేకపోయాను. గాజుముక్కల్ని చూచి రత్నాలని భ్రమపడడం నాదే పొరపాటు మీరు గొప్పవాళ్లు. మీరే దన్నా చెల్లుతుంది కానీ మాలాంటివాళ్లు ఎన్ని నీతులు చెప్పితే మాత్రం లాభమేమిటి?మీలాటివాళ్ల చెవులకొకొక్కప్పుడు నీతులు కూడా బూతులుగా వినిపిస్తాయి. మీరింత మోసం చేస్తారనుకోలేదు, కన్నెపిల్లని మోసంచేద్దామనుకున్నారా? నేను కొద్దిగా గట్టిదాన్ని కాబట్టి మీ మాయలోంచి తొందరగా బయటపడ్డాను. అదేయింకొక అమాయకురాలైతే సర్వనాశనమయ్యేది."

"రత్నా నువ్వెమంటున్నావో నాకసలర్థం కావడంలేదు. నిన్ను నేనే మి మోసంచేశానో వివరంగాచెప్పరత్నా?" అంటూ బ్రతిమిలాడాడు.

'అదే కమల్ మీలోవున్న లోపం ఎదుటివారి మనస్సు అర్థంచేసుకోలేరు. నేను మీమీద ఎన్ని ఆశలు పెట్టుకున్నాను, మీలో గొప్పతనమనే గర్వం లేదనుకున్నాను, కానీ యిప్పుడర్థమయింది యీ గొప్ప అనే వాళ్లందరూ ఒకే తెగవారని."

బాధగా, "ఏమిటి రత్నా! గొప్పా గొప్పా అని నా ప్రాణం తియ్యకపోతే ఒక్కసారే ప్రాణం తియ్యకూడదూ? నువ్వనుకునేభావంతో నిన్ను నేనెప్పుడూ చూడలేదు నన్ను నువ్వు తప్పర్థం చేసుకున్నావు అలా అనుకునేవుంటే నా పెళ్లని యివ్వాళ నీకు చెప్పకపోయేవాణ్ణి ధనమున్నవాళ్లందరికీ గర్వముంటుందనకోవడమే నీయొక్కతప్పు. అన్నింట్లో ముందంజ వేశావుకానీ,యీ ఒక్క విషయంలో ఓడిపోయావు. నిన్ను నేను వేరొకవిధంగా భావించాను, అది చెప్పితె నువ్వే బాధపడతావు. నేనిలా పైకి కనపడుతున్నానేకాని నా లోపల ఎంత ఆవేదన దాగివుందో చెప్తే నువ్వు ఆశ్చర్యపడతావు. ఇప్పుడు నాకున్న డబ్బు దేనికీ సహాయపడదు. డబ్బుంటే నాకెప్పటికీ విముఖత్వమే. కానీ నువ్వు నమ్మలేవు ఆ బలహీనత నీలో జీర్ణించి వుంది మిలాంటివాళ్లే ఏ చీకూచింతా లేకుండా హాయిగా జీవితం సాగిస్తారు తిన్నా తినకపోయినా. అందుకే నాకు నీతనాళ్లంటే మహాయిష్టం. నాళ్లల్లో పోవడమాలవ్యమైతే నా స్నేహితులంతా యింటికి పరుగెత్తుకువచ్చేవాళ్లు ఆ రోజుల్లో నా అంత రౌడీకాలేజీలోనే లేదు అంత పైలాపచ్చీసుగా ఉండేవాణ్ని. రౌడీ అంటే ఆడపిల్లల వెంట బడడంకాదు. ఆ పని నేను ఎప్పటికైనా చేయను. నాచిన్నప్పుడే మాఅమ్మచనిపోవడంచేత నాన్నగారు నన్నూ నా చెల్లినీ చాలా అల్లారు ముద్దుగా పెంచారు. మా చెల్లి అప్పుడు పదవక్లాసు చదువుతున్నది. నా చెల్లెలు మాత్రం నాలాగా చేసేదికాదు. చాలాశాంతంగా వుండేది అన్నీ ఆలోచించి మరిచేసేది. మా నాన్నగారికి నాకంటేకూడా మా చెల్లెలంటే చాలా యిష్టంగా వుండేవారు ఇలా జరిగిపోతున్నాయి రోజులు.

ఒకరోజు నేను కాలేజీకివెళ్ళి ఎదో అవసరముండి ఇంటికివెళ్ళాను చెల్లెలు స్కూలుకు వెళ్ళింది నేను నాగదిలోకి వెళ్లానుతొందరగా మా నాన్న గారి గదిలోనుండి ఒకఆడగొంతూ, ఒకమగగొంతూ వినబడుతున్నాయ్. ఆ మగగొంతైతే మానాన్నది రెండవది ఎవరిదా అని ఆలోచించాను. ముందెక్కడా విన్నట్లుకూడా గుర్తుతగలలేదు ఇక లాభంలేదని విన్నాను. లోపలినుండి ఈమాటలు వినబడుతున్నాయ్.

"కాంతా! నామాటవినివ్వుయిక్కడి నుండివెళ్ళు, లేకపోతే పనివాళ్ళతో గెంటించేస్తా" నాన్నగారికళ్లు నిప్పుల్ని రాలుస్తున్నాయ్ ఆవిడ కాళ్లా వేళ్లాపడి బ్రతిమాలుతున్నది" నాకు ఈఒక్కసహాయం చెయ్యండి! నేనింకెప్పుడూ మీసహాయంకోరను, మీపిల్ల చావు బ్రతుకుల్లో ఉంది. మిమ్మల్ని చూస్తానంటూ నాప్రాణం తిస్తున్నది నాకిడ్డనికాపాడండి తర్వాత నేనేమయినా నాకుఫరవాలేదు నాతల్లిని చూస్తూవుంటే నాకడుపు తరుక్కుపోతున్నది ఇంతమటుకు మీ గౌరవానికి భంగంరాకుండా ఉండాలనీ. మీ గౌరవమే దానిగౌరవమనీ. మిమ్మల్ని మామూలాన అగౌరవపరచవద్దనీ. ఎంతగానో అనుకుంది. పిచ్చితల్లి కానీ! యిప్పుడు మిమ్మల్ని చూడాలంటూ ఒకటే కలవరిస్తూంది. ఈనాఒక్కమాటా ఆలకించండి" అంటూ చెప్పుకుపోతున్న దామె కానీ నాన్నగారి మనస్సు కరగలేదు, అది రాయి. మనస్సుకాదు-ఎంతటి రాయన్నా ఆ క్షణంలో ఆవిడను చూస్తే కరిగిపోతుంది. కానీ నాన్నది

(మిగతా 4వ పేజీలో)

"తమసోమా జ్యోతిర్గమయ"

ప్రకృతంతా దట్టమైన చీకటితో అలుముకొని ఉంది. ఎక్కడా రవంత కూడా వెలుగు కానరావటంలేదు. కళ్లు పొడుచుకొని ఎంత చూసినా అంతా చీకటే కనిపిస్తోంది డాబామీద నిలబడి పిట్టగోడమీద చేతులు వేసి చూస్తున్న మాధవ్ భవిష్యత్తు కూడా ప్రకృతిలాగానే అంధకారంగా ఉంది. తనకి కాస్త దూరంలో నిలబడినిశ్శబ్దగా రోదిస్తోంది అరుంధతి. సూర్యోదయమయితె ఈచీకట్లో విడిపోవచ్చు. కాని తమ బ్రతుకులో చీకటి తొలగిపోతు దా? తమ జీవిత సూర్యుడు ఉదయిస్తాడా? యిద్దరి మనసులోని ఆవేదన ఒకటే. ఒకరినొకరు ఎంత ఓదార్చుకున్నా ఆ వేదన తీరేదికాదు.

"ఊరుకో అరుంధతీ. మన బాధ ఎన్నాళ్ళు గడిచినా తీరేదికాదు. ఎందుకలా కుళ్ళిపోతావ్".

నిశ్శబ్దంగా కళ్ళుతుడుచుకుంది అరుంధతి. "ఎంతసేపలా చూసూ నిలబడతారు పన్నెండు గంటలయింది.లోపలికి వెడదాం. పదండి"

భార్యమాట కాదనలేక లోపలికి నడిచాడు మాధవ్. ఎక్కడ ఉన్నా అతని మనసంతా శూన్యంగా ఉంది. మంచం మీద పడుకుని ఎంతగట్టిగా కళ్లుమూసుకున్నా నిద్రాదేవత అతనినికరించనే లేదు. బోసివోయిన ఊయెల,ఊయెలలోని పసివాడు, పసివాడిని ఎత్తుకుని ఆడిస్తున్న తాతగారు అనుక్షణం కళ్ళముందే మెదుల్తున్నారు. జీవితం ఇంత క్షణభంగురమా? అయితె మానవులకీ మిడిసిపాటు ఎందుకో? తన ఆలోచనలకి నవ్వుకున్నాడు మాధవ్. తనకి కష్టం కలిగే వరకూ యిలాఅని ఎప్పుడైనాఆలోచించాడా? వివాహం జరిగి, తండ్రి అయినప్పటికీ ఉయ్యాలలోని పసివాడు తనకెలా కనిపించేవాడో తండ్రి తనను అలా చూసేవాడు. బాధ్యతారహితంగా భార్యతో పసిబాబుతో హాయిగా గడచిపోతున్న తన జీవితంఎందుకిలాఅయింది? భవిష్యత్తులో తల్లి, తండ్రి కాలేనినిర్భాగ్యులు తనూ, అరుంధతి. వరప్రసాదిగా ఉదయించిన తన బాబు అరువెలలైనా జీవించలేదు. ఆ షాక్ నుంచి తేరుకోకముందే మనవడిని చేరుకున్నాడు తండ్రి. తనకి బాధలు కలిగిం తరువాత కాని మనిషి ఎంత అల్పుడో, ఎంత నిస్సహాయుడో తెలియలేదు. ఆలోచనలలోనే నిద్రాదేవి అక్రమించటంతో తన బాధని కాసేపు మరచి నిద్రలోకి వొరిగాడు మాధవ్.

మరురోజు ఉదయాన్నే స్నానంచేసి కాసేపు పూజగదిలో గడిపి భగవద్గీత చదువుతోంది అరుంధతి ఆమెతోపాటు మనళ్ళాతి అన్వేషిస్తూ భగవద్గీతను అర్థంచేసుకోవటానికిప్రయత్నిస్తున్నాడు మాధవ్.

వరండాలో చప్పుడైంది. చదవటం ఆపి ఆసక్తిగా తలెత్తి చూసింది అరుంధతి. కాషాయ బట్టచుట్టుకుని ఎదురుగా నిలబడింది. భగవద్గీతను ప్రక్కన పెట్టి లేచివెళ్లి "అమ్మ" చేతులు పుచ్చుకొని తీసుకొచ్చి చాపమీద కూర్చో పెట్టారు అరుంధతి, మాధవులు

"అమ్మా"అంటూ బావురుమని చిన్న

సి. భారతి

పిల్లలా ఏడవ సాగింది అరుంధతి.

నిశ్శబ్దంగా కళ్ళనీళ్ళు తుడుచుకున్నాడు మాధవ్.

"అమ్మ" కన్నులోకూడా తడిమెదిలింది." ఊరుకోండమ్మా. బాబూ నీవు కూడా ఊరుకో నాయనా! ఎంతటి వాళ్ళకైనా దైవఘటనతప్పించసాధ్యం కాదు దైవలీలని అర్థం చేసుకోవటానికి ప్రయత్నించాలి" అంది అమ్మ.

"ఏంఅర్థంచేసుకోమమ్మా మాపరిస్థితి మీకు తెలియందికాదు. ఏఆశతో జీవించమమ్మా" అన్నాడు మాధవ్.

"మేమీబాధ భరించలేకుండా ఉన్నామమ్మా! దీనికి బదులు దేనిలో నైనా పడి చావటం మేలనిపిస్తోంది" అంది అరుంధతి.

అరుంధతి నోటిమీద చేయి వేస్తూ "అలాంటి మాటలనకుబిడ్డా! జీవితం దైవప్రసాదితం. దాన్ని నాశనం చేసే హక్కు మనకులేదు. చీకటిలో వెలుగు వెతుక్కుంటూ మనసావాచా సత్ప్రవర్తనతో కాలం గడపండి. మీ ప్రేమని, దయని దీనులమీద చూపండి. కులమత భేదము, వర్గ వైషమ్యమూ చూపకుండా ప్రవర్తించితే మీకు తప్పకుండా శాంతి లభిస్తుంది. మీరు దేనికోసం వాపోతున్నారో, ఏమి కావాలనుకుంటున్నారో అది తప్పక లభిస్తుంది" అంది అమ్మ.

పిల్లలు లేకుండా యేమీ, మోడు జీవితం గడపలేమమ్మా! దాని కోసం ఏమయినా చేస్తాను కాని మా కేదన్నా దారిచూపవా" అన్నాడు మాధవ్.

అమ్మమాట దైవవాక్కు. ఆమె ఎప్పుడూ శుభచింతనే చెపుతుంది. చిన్న నాట నుండి ఆమె కళ్లోకూడా ఎవరినీ ద్వేషించి ఎరుగదు కష్టాల్లో ఉన్నవారికి మంచి సలహాలనిస్తూ ఆమె ఎలప్పుడూ దైవ స్మరణచేస్తూ గడుపుతుంది. అందుకే ఆ వూరి వారందరికీ ఆమె మాటను పాటించటమే చాలా గౌరవం. అందరూ ఆమె మాటను పాటించటమే కాకుండా ఆమె మాట నిజమవుతుందనే నమ్మకంతో ఆమెను ఆరాధిస్తారు. ఆమె అందరికీ అమ్మే.

అమ్మ ఏం చెపుతోందోనని ఆదుర్దాగా చూసింది అరుంధతి.

"యిప్పుడు నేను చెప్పినవే మీరు ఆచరించండి. మీ వడిలోపాపలు పెరుగుతారు. మీకు శాంతి లభిస్తుంది. సంతోషంగా జీవిస్తారు." అంటూచేయెత్తి యిరువురినీ ఆశీర్వదించి "యిక వెళ్తానంటూ లేచింది అమ్మ.

చిరు సంతోష విపార విస్మయాలతో గడపదాటి వెళ్తున్న అమ్మను అనుమరుగయేంతవరకూ చూస్తూ నిలబడ్డారా దంపతులు.

"అమ్మ మాటల్లో సత్యముంది. మనకే విధంగా శాంతి లభిస్తుందో" భవిష్యత్తులో రవంత ఆశాకిరణం పొడసూపగా అంది అరుంధతి.

"శాంతి ఎలా దొరికితేనేమి? జీవితమంతా మన మిలాగే కృంగిపోము మాకు మనళ్ళాంతి ప్రసాదించు తల్లి." మనస్సులో నమస్కరించాడు మాధవ్.

"అమ్మగారూపనిమనిషి కావాలండి" అంటూ బక్క చిక్కిన ఒక స్త్రీ వచ్చి మొక్కలకు నీళ్ళు పోస్తున్న అరుంధతిని అడిగింది గత వాలుగు రోజుల నుండి మానివేసిన పనిమనిషి స్థానే కొత్త పనిమనిషి కోసం వెదుకుతున్న అరుంధతికి మొదట వెన్నెల్లో దొరికినట్లనిపించింది. కాని ఆ స్త్రీని చూడగానే నిరాశ పడిపోయి" ఇంత బక్కగా వున్నావు. నీవేం పని చేస్తావు? మాకు వద్దులే" అంది.

"అలా కాదమ్మగారూ. పనిచేయించి చూచుకోండి నచకపోతే అప్పుడే మానేసాను అదా స్త్రీ

"సరే అయితే ఉండేమెమ్మి టావు?"

"డబ్బేమొద్దండి నాకు కాస్త అన్నం పెడితే చాలు"

"అదేమిటి నీ కెవరూ లేరా"

"ఉన్నారండి నాలుగేళ్ళ కొడుకు మా ఇంట అయనాడు"

"సరే నీ యిబ్బంది గొడవ నాకెందుకు కాని ఈ పూట కాస్త పనిచేసి వెళ్ళు. రేప్రొద్దుటనుంచి తప్పకుండా మనే వచ్చి పని చేస్తుంది"మంది అరుంధతి

పని మనిషి సీత అరుంధతి యింట్లో పని చేస్తోంది. పని చేయడానికి శక్తిలేక పోయినా పొటాని కేమిటని ఆమె పరిస్థితి చూస్తే జాలి వేసేది అరుంధతికి'

ఒక భార్య ఉండగానే మళ్ళీ నీకను కట్టుకున్నాడు దాని శక్తి. యిటువంటి వాళ్ళు ఏ చట్టాన్ని లెక్కచేయరు. సరేకదా ఒక కొడుకు కలిగి మళ్ళీ భార్య గర్భిణీలో ఉండగా దాన్ని వదిలేసి పోయాడు. యింట్లో పస్తులు పడుకోలేక పనిలో చేరింది సీత. తన సంగతెలా ఉన్నా నిల్లాలి సంగతైనా చూడాలికదా!

సీత పరిస్థితి అర్థం చేసుకొని ఆమెకి పురుడొచ్చే సమయానికి సహాయం చేసి తన మానవ ధర్మాన్ని నెరవేర్చుకుంది అరుంధతి.

సీతకు మళ్ళీ కొడుకు పుట్టాడు. పిల్లవాడు చక్కనివాడైనా తల్లి బలహీనురాలవటంతో పోతపాలే కరణమయ్యాయి వాడికి. చంటివాడిని, పెద్దవాడిని ఒక చోట ఉంచి తన పనులు చూచుకునేది సీత. ఆ పని వాడిని చూసిన దగ్గరనుండి అరుంధతిలో తిరిగి మాతృప్రేమ మేల్కొని మనసంతా ఆ చంటివాడి మీదే ఉండేది. ఒక్కొక్కసారి సీతనడిగి వాడిని పెంపు తీసుకోవాలనే ఆలోచన కూడా వచ్చేది. కాని సీత తన బిడ్డని యివ్వదేమోనని సందేహం. పక్క పక్కాదులు కూడా తమ సంతానం చిన్న వయసులో ఉండగా ఎవరినీ దరిచేరనియవు. అలాంటిది సీత తన కొడుకుని యింకొకరికి యిస్తుందా. అయినా వాళ్ళ కులానికి తమ కులానికి మధ్య ఎంతో అంతరముంది. సాటి కులస్థుల పిల్లలని పెంచుకోవటాని కయితే మాధవ్ ఒప్పుకుంటాడేమో కాని సీత కొడుకుని పెంచుకోవటానికి యిష్టపడడేమో!

మనసులో ఒక ఆలోచన వస్తే అది కార్యరూపం ధరించే వరకు కొందరికి

(మిగతా 6వ పేజీలో)

ఎగుమతులు-జాతికర్తవ్యం

ఎగుమతులన్నవి మన దేశచరిత్రలో ఈ నాడు వహిస్తున్నంత ప్రాధాన్యాన్ని పొందుతున్నంత కీలకస్థానాన్ని ఇదివరకు ఎన్నడూ వహించలేదు.పొందలేదు. మన దేశంఎదుగుబొదుగులేకుండా ఉండిపోవటమో వృద్ధిలోకిరావటమో, ఎగుమతులనుబట్టే నిర్ణయమవుతుంది.

దేశంఆర్థికంగానూ సామాజికంగాను అభివృద్ధిచెందడానికి ఎగుమతులు ఎంతో కీలకమయిన స్థానాన్ని వహిస్తాయన్న సంగతినిగుర్తించే, మన పంచవర్షప్రణాళికలన్నిటిలోనూ. ఎగుమతులు త్వరత్వరగా పెరగవలసిన అవశ్యకతనుగుర్తించి

పనూభాయ్‌షా

(కేంద్ర ప్రభుత్వ వాణిజ్యశాఖా మంత్రి)

చెప్పడమూ ఎగుమతుల పెరుగుదలకు దోహదం చేయడమూ జరిగింది. మనకు రావలసిన విదేశీ మారకద్రవ్యాన్ని సాధ్యమైనంత హెచ్చుగా సమకూర్చుకోవటమే ఇక్కడ ప్రధాన లక్ష్యం. దేశంలో ఆర్థికాభివృద్ధి స్థాయి ఎక్కువవుతున్నకొద్దీ, మనం దిగుమతి చేసుకోవలసిన సరుకు సామగ్రులు కూడా పెరుగుతూ వచ్చాయి. మొదటి పంచవర్ష ప్రణాళికాకాలంలో, సాలీనా, మనం 728కోట్ల రూపాయల విలువగల సరుకులను దిగుమతి చేసుకుంటున్నదల్లా, రెండవ ప్రణాళికాకాలంలో పాలుపరి దిగుమతుల విలువ 976 కోట్ల రూపాయలకు పెరిగింది.

మూడవ ప్రణాళికాకాలంలో దిగుమతులవిలువ సగటున 1226 కోట్ల రూపాయల దాకా వెళ్ళింది. అయిదేళ్ళలో మన ఎగుమతులు కనక చెప్పుకోతగ్గంతగా పెరగనిపక్షంలో, ప్రణాళికా కార్యక్రమాలు చాలా కుంటుపడగలవని, మూడవ ప్రణాళికవల్ల వెల్లడి అయింది. ఈ వేర్వేరుఅంశాలనుదృష్టిలో ఉంచుకునే, మూడవ ప్రణాళికలో, దాదాపు 3800 కోట్ల రూపాయల విలువగల సరుకుసామగ్రులను ఎగుమతి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నాము. రెండవ ప్రణాళికలో సాలుసరి ఎగుమతుల విలువకంటె ఇది 150 కోట్ల రూపాయలు ఎక్కువ.

మూడవ ప్రణాళికలోని శ్రేయోభివృద్ధి కార్యక్రమాలు, జయప్రదంగా అమలుజరిగేట్లు చూసేందుకు మనం ఈ సవాలును ఎదుర్కోవలసి వచ్చింది. అందుకు తగిన కారణం లేకపోలేదు. 1951-52నుంచి ఒక దశాబ్దకాలంలో మన ఎగుమతులవిలువ దాదాపు 600 కోట్ల రూపాయలుగానే ఉండిపోయింది ప్రతి సంవత్సరమూ. అంచేత. ఈ పరిస్థితినిచక్కదిద్ది, మూడవ ప్రణాళికాలంలో మన ఎగుమతులను బాగా పెంచవలసిన అవసరం ఏర్పడింది. ఇందుకై ప్రభుత్వం రకరకాల చర్యలు తీసుకున్నది. వేర్వేరు దేశాలతో వాణిజ్యపు ఒప్పందాలను కుదుర్చుకున్నది. ఎగుమతిచేసే సరుకు సామగ్రులకు నిర్దిష్టమయిన ప్రమాణాలంటూ నిర్ణయించి, సరుకువాణ్యం, ఆయా ప్రమాణాలకు తగ్గకుండాఉండెట్టు శ్రద్ధ వహించింది. ఓడలకు ఎక్కించేముందు సరుకులను తనిఖీ చేయించింది. విదేశాలలో మనసరుకు చెలామణి అవడానికి గల అవకాశాలను పరిశీలించింది మన సరుకు సామగ్రులకు ప్రచారం కల్పించింది. మన ఎగుమతులన్నవి చిట్టచివరకు, వ్యవసాయ రంగంలో సరుకులమిగులు పైనా, పారిశ్రామిక అభివృద్ధి పైనా, విదేశాలలో పోటీచేసే మన సామర్థ్యంపైనా ఆధారపడతాయి కనక, రకరకాల వ్యవసాయ ఫలసాయాల ఉత్పత్తినీ, అటు పరిశ్రమలలో వస్తువుల ఉత్పత్తినీ సాధ్యమయినంత పెంచేందుకు కూడాతగుచర్యలుతీసుకోవటమయింది.

లక్ష్యానికి మించిఫలితాలు

ఈ రకరకాల చర్యలవల్లా, మన ఎగుమతులను, బాగా చురుకుగా, హెచ్చుగా జరపగలిగిన పరిస్థితి ఏర్పడింది. మూడవ ప్రణాళికాకాలంలో (1961-62నుంచి 1965-66 వరకూ) మన ఎగుమతుల మొత్తంవిలువ 3.812 కోట్ల రూపాయలకు పెరిగింది. అంటె సాలీనా సగటున 760కోట్లరూపాయల విలువగల సరుకుసామగ్రులను ఎగుమతి చేయగలిగామన్నమాట. ప్రణాళికా లక్ష్యాన్ని మించే పని జరిగిందన్నమాట. రెండవ ప్రణాళిక అయిదు సంవత్సరాలతోనూకలిపి మన ఎగుమతుల విలువ 3.046 కోట్ల రూపాయలు మాత్రమే విదేశీ దురాక్రమణ మూలంగానూ, అపూర్వమయిన అనావృష్టి నేపథ్యమూ ప్రతిబంధకాలు ఏర్పడేటంతవరకూ, 1965-66దాకా, మన ఎగుమతులు అయేడాదాయేడుపెరుగుతూనేవచ్చాయి. 1965-66 లో వర్షాలు పడకపోవ

(మిగతా 6వ పేజీలో)

మాధుర్య జీవితానికి క్యాడ్‌బరీస్

మాధుర్యమైనవి మరియు ఆనందకరమైనవి. క్యాడ్‌బరీస్ మిల్క్ చాక్‌లెట్ వలన గలిగే ఆనందాన్ని మీరు పొందగోరుతారు. ఎందుచేతనంటే, మంచి రుచి, విశిష్టమైన రుచి, అతి శుద్ధమైన పాల రుచి క్యాడ్‌బరీస్ కలిగియున్నది. ఇప్పుడే ఒక చాక్‌లెట్‌ను రుచి చూడండి. అది ఎంతో ఆనందాన్ని కలుగజేస్తుంది.

Cadbury's MILK CHOCOLATE

ప్రతి చాక్‌లెట్ పాల యొక్క గుణములు గలిగినది.

డాక్టర్

(శివ పేజీ తరువాయి)

రాయికన్నా గట్టిమనస్సు కావడంచేత కరగలేదు. నాకళ్లు వెంబడి నీళ్ళుకారుతున్నా గమనించలేకపోయాను. నా మనస్సన్నా కరిగిందికాని నాన్న మనస్సుంతా కరగలేదు. ఆవిడ ఏడ్చి ఏడ్చి మనస్సు రాయిచేసుకొని వెళ్లిపోయింది ఆవెళ్ళేటప్పుడు తననెవరెవరా గమనిస్తారేమో, ఆయనకు అగౌరవము అని చుట్టూ చూచి తననెవరూ చూడడంలేదని నిర్ధారణ చేసుకుని వెళ్ళిపోయింది. నేను నవ్వుకున్నాను యింత చేసినా కాని ఆవిడ మా గౌరవం నిలబెట్టటానికి చేసిన విధానానికి, అతర్వాత నాకుకాలేజీకి వెళ్ళబుద్ధి కాలేదు. ఆవిడ వెంబడే వెనకగా వెళ్లాను ఆమె ఒకచిన్న పెంకుటింట్లోవుంటోంది! ఆ విడ ఎవరోకాదు. మా నాన్నగారు ఉంచుకున్నావిడ. మా నాన్నగారివల్ల ఒకకూతురు కల్గింది. తనగౌరవానికి భంగమని నాన్నగారు ఎవ్వరికీ తెలియకుండా ఆవిణ్ణి ఆ యింట్లోవుంచారు. ఆ విడ వెళ్ళిన తర్వాత నేనువెళ్లాను, గుమ్మందగ్గరికి, అంతలో లోపలినుండి "అమ్మా! నాన్న వస్తానన్నారా?" నీరసంగా వినిపించింది. ఆవిడ మాట్లాడలేదు కళ్ళొత్తుకుంది." నాకు తెలుసమ్మా, నాన్నగారు రారు వారి గౌరవానికి భంగం, పోనిలే అమ్మా! నాకా అదృష్టంలేదు, నాన్న గౌరవంగా వుండడమే మనకుకావలసింది" నాకుకళ్ళు వెంబడి నీళ్లొచ్చాయ్, తల్లీ కూతుళ్లోక్కటే, ఇంతమహాపాపం చేసినా ఆ కూతురికి తండ్రిమీద ఎంతప్రేమ! అందులో నాన్నకి రవ్వంతైనా లేదు. ఎంతదురదుష్టవంతుడు, ఇక నేనాగలేకపోయాను లోపలికి నడిచాను. నన్ను చూడగానే ఆవిడలేచినుంచిని, ఎవరుబాబూ! అంటూ అడిగింది. నాకేమని చెప్పాలో తోచలేదు మంచంలో పడివున్న ఆ అమ్మాయి కేసి చూచాను మొఖమంతా పీక్కుపోయి అస్థిపంజరంలావుంది, అయితే ఆ అమ్మాయి నాచెల్లెలన్నమాట! నామనస్సు సోదరి భావంలో నిండిపోయింది నాకుయిద్దరు చెల్లెల్లు అనుకున్నా మనస్సులో "నువెవ్వరివిబాబూ!" అంటూ మళ్ళీ ప్రశ్నించావిడ, "నేనూ....నేనూ.... రాజాబహద్దూర్ గారబ్బాయిని" "అ....అ.... నిజంగానా!" అంటూ నా దగ్గరికొళ్ళింది "అమ్మా;" అంటూ ఆలింగనం చేసుకున్నాను, కొద్దిసేపటి కావిడ తేరుకుని; బాబూ! నేనెలా తెలుసునీకు! అని ప్రశ్నించింది నేనంతా విన్నాననీ చెప్పాను. అప్పటికి గుర్తొచ్చిందావిడకు, భయపడింది. బాబూ! ఎవరన్నా చూస్తారు, మీయింటికి వెళ్ళు నాయనా! అంది నాతలనిమురుతూ, మంచంమీద పడుకున్న ఆ మ్మాయి (నాచెల్లెలు) మాయిద్దర్నీ రెప్పవాల్చకుండా చూస్తున్నది.

"అమ్మా! నాకుఒక యిల్లంటూ లేదమ్మా, ఇదేనాఇల్లు, నువ్వుభాత ల్లివి. ఆ అమ్మాయి నా చెల్లెలు, వేనిక్కడి నుండితిర్గి ఆరాజవంశపూపంలోకి వెళ్ళనా కాకు ఈఇంట్లోనే శాంతిగాఉంది, నన్ను పొమ్మని అనకమ్మా! ఆమాట అనకు, మాబాన్నలాగా నన్నుభావించకమ్మా! నాకు ఆయనబాన్న కాదు, రాజసుడు. ఆయన కొడుకునని చెప్పుకోవడానికి నాకు విస్గుగావుంది, ఛీ, మనిషినిమోసం చేసి ఏమోగౌరవమట గౌరవం, ఇదే నాగౌరవం. మనషుల ప్రాణాలుతీసే ఈగౌరవమెందుకు?....నానోటికి వచ్చినన్ని మాటలన్నాను. ఆవిడ కంగారుపడింది. ఒద్దుబాబూ! అంతమాటలనకూడదు, నాన్నగారుకదూ? పెద్దవారుకదూ! అంతమాటలనకూడదు నువ్వింకా చిన్నవాడివి, అంటూనన్ను బుజ్జగించింది నాకు వళ్లుమండిపోయింది. పెద్దట! పెద్ద! ఎందులోపెద్ద బుద్ధ నేది లేకపోయిన తర్వాత ఎంతధనముంటేనేమి? నా చెల్లెలి మంచంమీద కూర్చున్నాను. చెల్లెలు మాసంభాషణంతా విన్నది: నేను కూర్చొగానే. అన్నయ్యా! అంటూ ఏడ్చింది. ఇకనాకు కన్నీళ్ళాగలేదు. అంతగా నేనెప్పుడూ ఏడవలేదు, "అన్నయ్యా! నాన్నని అన్నన్నిమాటలనకన్నయ్యా! నాన్నసంతే నామీద ఒట్టే" ఆకళ్ళల్లో జీవంలేదు. నాచెల్లెలికి టి. బి. అట. ఎన్నోరోజులనుండి దానిని ముదర బెట్టటంవల్ల ఎక్కువై పోయింది. దానికింతమటుకూ ట్రీట్ మెంట్ జర్గలేదు, దానికి కారణం డబ్బులేకనే. నాన్న నడగాలంటే, ఇంటికి పోవలసి వస్తుంది. ఇంటికిపోతే ఎవరన్నా వుంటారేమోననే భయం-వీటివల్లనే ఆ అమ్మాయి శరీరం పాడయిపోయింది: ఒకవేళ పిలిచినా మాలాంటివాళ్ళ ఇళ్ళకెందుకొస్తారన్నయ్యా? ఏముందని మాదగ్గిర?" అంది నిరాశగా,

"ఇక నీకు భయంలేదమ్మా! నేను బ్రతికివున్నన్నాళ్ళు నీకేమీ భయంలేదు" అంటూ ధైర్యం చెప్పాను. చిరక్తిగా నవ్వింది. "ఇంక నేనెన్నాళ్ళు బ్రతుకుతానన్నయ్యా! నీకూ నమ్మకంలేదు, కానీ చెప్పటానికి సంకోచిస్తున్నావు. అవునా? నాకుతెలుసు నేనింకబ్రతకనని. అయినా యికనాకు బ్రతకాలనికూడాలేదు. నేను కళ్ళుమూయక ముందే నాకింతమంచి అన్నయ్య దొరికినందుకు నేనెంతగానో సంతోషిస్తున్నాను, నాకింతకన్నా కావలసిందేముంది? ఇందుకు నేనెంతో అదృష్టవంతురాల్ని. అవునుగాని. నువ్విప్పుడేమి చదువుతున్నావు?" అంది ఆ కగా "పి. యు. సి." అన్నాను. "అయితే నాదొక్కకోరిక అన్నయ్యా! అదొక్కటే నువ్వు ఈపేదచెల్లెలికి చేర్చవలసిన కోరిక."

"నీకన్నానా చెప్పమ్మా! నీమాట అడకూలా పాటిస్తాను సంకోచమెందుకు చెప్పు?" అన్నాను అభయమిస్తున్నట్లు ఆసమయం అంతమంచి చెల్లెల్ని సంపాదించినందుకు నేనుపొందిన ఆనందం అద్వితీయం.

"మన్నూ యం. బి. బి. యస్ చదివి ప్రజలకు సేవచేయాలి, నాలాంటి వాళ్లు ఎంతమంది బాధపడుతుంటారో నేనూహించగలను నేనుకుభివిస్తున్నా గనుక నువ్వు ఈబీదవారి మొరాలకించి వారికి సేవచెస్తే నేనుపైనుండిచూచి ఆనందిస్తా. అదే నేనుకోరేది కనుక తప్పక నువ్వుడాక్టరవ్వాలి తప్పదు...." ఆనందంగా చెప్పుకుపోసాగింది "అదేనువ్వు యిప్పుడు డాక్టరైతేంటే ఈచెల్లెలుపడే యితబాధ చూస్తూవుండివాడివేనా! నాకు తెలుసు నువ్వు నిస్సహాయస్థితి యిదుండబట్టే దా వూరుకున్నది. నా అన్నయ్యఅలావుండకూడదు. డాక్టరై బీద ప్రజలందరికీ సేవచేయ్యాలి ఇదినా అంతిమ కోరిక" అంటూ ఆయాసంగా తల ప్రక్కకి వాల్చింది. నా చెల్లెల్ని పట్టుకొని బాగా ఏడ్చాను. సరే చెల్లి, నీమాట ప్రకారం నేను డాక్టరై బీదలకు సేవనేని నికోరిక తీరుసా" అంటూ చేతిలో చెయ్యివేశాను, చెల్లెలి కళ్ళు సంతోషంతో మిల మిల మెరిశాయ్ ఆ సంఘటనే నేను డాక్టరవడానికి అవకాశ మిచ్చింది. వాళ్ళ బలవంతం మీద ఆరోజు ఇంటికి వెళ్ళిపోయాను. వెళ్లేటప్పుడు మరి మరి చెప్పింది రేపుచెల్లెల్ని వెంట తీసుకురమ్మని. సరేనని చెప్పి ఇంటికి వెళ్లాను. జరిగినదంతా చెల్లెలికి పూసగ్రుచ్చినట్లు చెప్పాను, విని చాలా బాధా-సంతోషము రెండూ కలిగాయి. రేపు తీసుకు పొమ్మని వెంట పడింది. మర్నాడు ఏదో వంకపెట్టి నేనూ చెల్లెలూ మ్కాళ్ళు ఎగ్గొట్టి ఆ మ్మా వాళ్ళింటికి వెళ్ళాము. మ మ్మ ల్ని చూడగానే చాలా సంతోషంగా ఆహ్వానించారు. వా చెల్లెలు అక్కా! అని పిలవడం మొదలు పెట్టింది. వాళ్ళిద్దరూ సంతోషంగా మాట్లాడుకోవడం మొదలు పెట్టారు. వాళ్ళని చూసేటప్పటికి నా మనస్సు సంతోషంతో నిండి పోయింది, ఆరోజునుండి నేను మారి పోయ్యాను. అప్పటి రౌడీతనం, గర్వం యిప్పుడు మచ్చుకైనా లేవు. ఆరోజు అందరం సంతోషంగా ఉన్నాము. టి. బి. రావడానికి కారణ మేమిటన్నాను. అమ్మ కళ్ళవెంబడి నీళ్ళు వొచ్చాయి, అదొక పెద్దకథ నాయనా! అంది. ఏమిటని అడిగాను, చెప్పటం మొదలు పెట్టింది.

ఒక పెద్దింటివాళ్ళ కొడుకు పెళ్ళి చేసుకుంటానని ఎన్నెన్నో ఆశలుచూపించాడట. నిజమేకదా అని పిచ్చిది నమ్మింది ఆఖరికి మోసంచేసి యింకొక పెళ్ళి చేసుకున్నాడు. అదంతా తలచుకుని తలచుకుని కుమిలి కుళ్ళి పోసాగింది. దానికి పర్యవసానమిట్లాఅయింది ముక్కు చీదుతూ. ఆమాట వినడంతో నాకు ఈగొప్ప వాళ్ళు అనేవరకు వించే మండి పోతూంటాను. నేనీ పెద్దవంశములో పుట్టడమే నా నేరం.

"ఆ సంగతు లిప్పుడెందుకమ్మా! పోనివ్వండి" అంది చెల్లి మా మాటలకు అడ్డం వస్తూ.

"చెల్లి యింత బాధమనసులో ఉంచుకుని ఎలావుంటున్నావమ్మా?" అన్నాను బాధగా.

"అదంతానాదురదృష్టమన్నయ్యా!"

ఆరోజంతా చాలా ఆనందంగా గడిచింది ఆరోజు రాత్రి మళ్ళీ గుండెనొప్పి ఎక్కువైంది అందరం కంగారుపడ్డాము. డాక్టర్ని పిల్చుకొచ్చాను డాక్టరు పెదవి విరిచాడు. ఇక లాభంలేదు మీరు చాలా ఆలస్యం చేశారు. ఎక్కువయింది ఇక లాభంలేదు. అన్నాడు. ఈసంగతి ఇంట్లో చెప్పలేదు కంగారు పడతారని.

"అన్నయ్యా! ఇక నేను బ్రతకను. మీ ఇద్దర్ని చూశాను చాలు అంతే యీ జన్మకి. ఆఖరికి నాన్నగార్ని చూడకుండానే పోవలసివచ్చింది. అన్నయ్యా! నాకిచ్చిన మాట నిలబెడతావు కదూ? జన్మ జన్మలకీ నీ చెల్లెలుగా పుట్టాలని కోరుకుంటున్నా నన్నయ్యా! అమ్మని జాగ్రతగా చూస్తూ ....." ఇక మాట్లాడ లేకపోయింది. నోట్లోనుండి రక్తం పడ్డది, మొఖమంతా భయంకరముగా తయారైంది. మేమందరంభయపడుతుండగానే మమ్ముల్ని నడిసముద్రములో విడిచి వెళ్ళిపోయింది. ఆఅదృష్టవంతురాలు. దాని కోరిక ప్రకారమే ఇప్పుడు నీముందర డాక్టర్ గా నిలువగలిగాను. అప్పటినుండీ నేను అందర్నీ చెల్లెళ్ళగానే భావిస్తాను. ఆరోజు నిన్ను బస్ స్టాప్ దగ్గర చూచినప్పుడు నా కళ్ళని నేనే నమ్మలేక పోయాను. అచ్చు నువ్వు ఆ నా చెల్లెలి లాగానే వున్నావు. నా చెల్లెల్ని నీలో చూచుకుని తృప్తి పడుతున్నా. అప్పటినుండీ నేను కోరేది బీదలు సుఖంగా ఉండాలని మాత్రమే, ఇదీ నాకథ, నాలో అంత ఆవేదన దాగివుందని నువ్వనుకున్నావా? ఇదేకారణం నిన్ను నేను చెల్లెలుగా భావించడానికి."

"కమల్ బాబూ! మీ రింతవారని నేననుకోకుండా మిమ్ముల్ని ఎన్నో అనరాని మాటలు అన్నాను. క్షమించండి నన్ను. మీ మనస్సు పాడుచేసి గతాన్నంతాజ్ఞాపకం చేశానుపాపిష్టి దాన్ని."

"బాధపడకు రత్నా! బాధపడకు, ఇన్ని రోజులు మనస్సులో వుంచుకుని కుమిలి పోతున్నాను. ఇప్పుడు నాహృదయంలోని రాయి నిడిచినట్లయింది ఇప్పుడు నామనస్సులో ఏదీలేదు. నువ్వు బాధపడవలసిన అవసరం లేదు. కళ్ళు తుడుచుకో మాఅమ్మవి కదూ! మంచి దానివి కదూ!! ఏదీ ఒక్క నవ్వు!!!"

రత్న కిలకిలా నవ్వింది పౌర్ణమి చంద్రునిలా.

"ఆఁ! అలా వుండాలి ఎప్పుడూ నవ్వుతూ తెలిసిందా? నవ్వు నవ్వుతున్నా కూడా నాచెల్లెలి మాదిరిగా నేఉంటావు. అందుకే నిన్ను నాచెల్లెలిగా స్వీకరించాను. నాచెల్లె కోరిక చెల్లించానన్న సంతోషమొక్కటే మిగిలిందినాకు. నేను బీదలకు సేవ చేస్తున్నానో లేదోచూడ్డువుగాని సాయంకాలం ఒకసారి అలా వెళ్ళి వద్దాం. ఆ నేదలపాట్లు చూద్దువుగాని. నువ్వే అలా అనుకుంటే ఇకవూటకు కూడా తిండికి అలమటించి పోతేమీకారి గతేమిటాని. బీదలకష్టాలు నీకు చేసినాకర్థమవుతాయి. ఎదుటేతంటే నేను రోజూ అర్థాకలే చూస్తూవుంటాను అవన్నీ ఎందుకులే! సాయంకాలం వస్తావుకదూ?"

"అంతకన్నా నాకు కావలసిందే ముందే నువ్వు చెస్తూన్న సేవ నేను మనస్ఫూర్తిగా సంతోషిస్తున్నానన్నయా!" అంటూ కళ్ళుమూసుకుంది రత్నప్రభ.

"అయితే వస్తానమ్మా"

"అలాగే"

* * * *

ఆ సాయంకాలం పని ముగించుకుని కమల్ బాబు వెంట బయలుదేరి వెళ్ళింది రత్నప్రభ దారిపొడుగునా వాళ్లసంగతే మాటాడుతూ గూడెం చేరుకున్నాము. మమ్ముల్ని చూడగానే వారందరూ బాబుగారూ దండాలండీ! దండాలండీ! దండాలుబాబుగారూ!! నాకొడుకుని బ్రతికించారు బాబుగారూ, చచ్చిమి కడుపునపుడుతాను వెయ్యేళ్లుబ్రతుకు బాబూ! యిలామొదలైంది వాళ్ల పరామర్శలు. కమల్ బాబు వాళ్లకు చిరునవ్వుతో తగిన సమాధానాలు చెప్తూ ఒక్కొక్కళ్ల క్షేమ సమాచారాలను తెలుసుకుంటూ ఒక దేవుడిలాగా వెళ్ళుతూంటే నా మనస్సుక్కడ లేదు. ఇంతమంది ఆదరాభిమానాల్ని పొందుతున్న కమల్ ఎంతఅదృష్టవంతుడు. వాళ్లందరికీ ధైర్యంచెబుతూ బీదలసేవలో తన కష్టాల్ని మరచిపోతున్న కమల్ చాలా అదృష్టవంతుడు. చూస్తున్న నాకే యింత సంతోషంగావుంటే యిక అనుభవించే వాళ్లకెంత సంతోషంగా వుండవచ్చు.... ఇదే నా ఆలోచన.

"రత్నా! నువ్వు విళ్ల నిగురించేకదూ ఆలోచించేది? విళ్ల బ్రతుకులే హాయి"

"డాక్టరు బాబుగారూ!" మాట్లాడుతున్న కమల్ వెనక్కి తిరిగి చూశాడు తన వేపంటు తండ్రి చిరునవ్వుతో "ఏమిటి శంభయ్యా!" అన్నాడు కమల్ బాబు.

"బాబూ! నాకొడుకుని బ్రతికించారు బాబూ! ఈ చిన్న కానుకని తీసుకోండి. ఒరేయ్ బుల్లీ! ఆ పూలదండ బాబుగారి మెడలో వెయ్యి"

"ఎందుకు శంభయ్యా! ఇదంతా"

"అంత మాటనకండి బాబూ! నా ఒక్కగానొక్కకొడుకుని బ్రతికించారు. మీ ఋణం జన్మజన్మలకి తీర్చుకోలేను బాబూ!" అంటూ కళ్లొత్తుకున్నాడు.

"అదంతా మన చేతుల్లో ఏముంది శంభయ్యా! అంతా పరమేశ్వరుడిదయ, మనము మానవమాత్రులం మాత్రమే!" ఆ పిల్లవాడు పూలదండ కమల్ బాబు మెడలో వేసి చేతిలో ఒక మిఠాయిడబ్బా పుంచాడు

"ఈ అమ్మగారెవరు బాబూ?" అంటూ రత్నని చూపించాడు.

"ఈవిడ నాచెల్లెలు. మీ లాంటి బీదలంటే మహాప్రాణం." "మీ చెల్లెలు మీలాగుండకుండా పుంటుందాండీ!"

ఇంతలోకి పొడవుగా, సన్నగా, ఎఱ్ఱగావున్న గిరివిడచెప్పింది

"నమస్కారం డాక్టర్!" అంది చేతులు జోడించి "ఓ! రేఖా! నువ్వా, ఒప్పుడొచ్చావు!!!" అన్నాడు ఆదరంగా.

"ఇప్పుడే వచ్చానండీ. ఒక విల్లకి చాలా సీరియస్ గావుంది చెస్కోవేద్దామని తొందరగావచ్చాను. సమయానికి మీరు కూడా వచ్చారు."

"ఆఁ! ఎవరదినాకు తెలిదే!" అంటూ ఆదుర్దాగా ప్రశ్నించాడు.

"పరవాలేదు లేండి నేనున్నాగా!"

"అంటూ ధైర్యంచెప్పి. "ఈ విడెవరండీ?" అంది రత్న ప్రభనుచూస్తూ ఓ! సారీ, నీకు పరిచయం చెయ్యడం మరచిపోయాను. ఈమె నా చెల్లెలు రత్నప్రభ, బి. ఎ, చదివింది, చూస్తానంటే తీసుకువచ్చా."

చాలా సంతోషమండీ! అంది చిరునవ్వునవ్వుతూ రేఖ డాక్టర్ రేఖ. చాలా సింపుల్ గావుంది మనిషి, గర్వమన్న మాటేలేదు. నాకెంతగానో నచ్చింది. వాళ్ళమగూర్చి ఆవిడపడే ఆ వేదన చూస్తూవుంటె, నేనుకూడా వీళ్ళకి సేవ చేస్తే ఎంత అదృష్టవంతురాల్ని అనిపించింది.

"రత్నా! ఈవిడకూడా నాలాగే డాక్టరు. పేరు రేఖ, ఇలాంటివాళ్ళు కష్టపడుతూంటే చూచివూరుకోలేదు, అన్నాడు. రేఖవాళ్ళో అప్యాయంగా మాట్లాడింది. ఒకసారి యింటికిరమ్మని ఆహ్వానించాను. తప్పకుండా వస్తానంది ఇంటికి బయలుదేరాము.

* * * *

ఆ రోజు నెలపొడినం, కమల్ బాబుకి ఏమీతోచక రత్నా వాళ్లింటికి బయలుదేరాడు, వాళ్లింట్లో అందరూవున్నారు కమల్ బాబును చూడగానే, "రండి! రండి!!; అంటూ ఆహ్వానించారు. వాళ్లింట్లోవాళ్లందరిమనస్సులు చాలా మెత్తనివి. రత్న వెళ్ళి నిన్న జరిగిన సంగతంతా వివరీకరించింది. వాళ్ళు చాలా సంతోషించారు కమల్ బాబు యొక్క ఔదార్యానికి. ఈ కారణంచేత అతని మీద ముందున్న గౌరవానికన్నా యిప్పుడు ఒకమెట్టు ఎక్కువైంది.

"మురళీ! నీకు ఉద్యోగం వచ్చిందని విన్నాను, కంగ్రాచ్యులేషన్స్: అన్నాడు డాక్టర్ కమల్ చెయిజాపుతూ.

"థ్యాంక్యూ, అదంతా నీచలవే, నువ్వుకనుక హెల్ప్ చెయ్యకపోతే నేనీ పాటికేమయ్యేవాడినో! నీయొక్క మంచితనానికి సర్వదా కృతజ్ఞుణ్ణి"

"అపరా, పెద్దఉపన్యాసం నువ్వూ, మనిషి మమ్మల్నులకు సహాయం చేయకపోతే ఇంతకంటే సహాయం చేస్తారట్రా ఇక్కడికి నీ ఉపన్యాసంఆపుచేసి అసలువంగతికిరా! నా డిన్నర్ సంగతేమయింది? మరిపించాలని చూస్తూన్నట్టున్నావు, ఉదేమీ కుదరదు మనదగ్గిర: అప్పు తీసుకున్న కోమటిలా మొరాయించాడు

"తెలుసురాబాబూ! నీ అప్పు తీర్చికాని నేను చావనుతెలుసా. అన్నాడు మురళి నిప్పుతూ. పిళ్ళిద్దరి సంభాషణ వింటూ కూర్చుంది రత్నప్రభ. ఇది గమనించిన డాక్టరు కమల్ బాబు రత్నను మాట్లాడించాలని. రత్నా! నిన్న నీకు పరిచయం చేశాచూడు! రేఖ అనే ఆవిడను నేను పెళ్లి చేసుకోవాలనుకున్నాను, ఎలావుంటుందంటావు మాదా పత్యం?, అంటూ రత్నపైపూ, మురళివైపూ. చూచాడు ప్రశ్నార్థకంగా.

"ఎలా వుంటుందంటా పేమిటి! బ్రహ్మాండంగా వుంటుంది మీ దా పత్యం అలాంటి ఆవిడ దొరకడం నీ అదృష్టం, ఇద్దరి ఆశయాలూ ఒక్కటే. ఇద్దరి మనసులూ ఒక్కటే, అంతకన్నా మేము కోరేదేముంటుంది, నువ్వు చాలా అదృష్టవంతుడివి", అంటూ మెరిసే కళ్ళతో కమల్ బాబువైపు చూచాడు మురళి

"నువ్వేమంటావు రత్నా?"

"అంతకన్నా నాకుమాత్రం కావలసిందేముంది కమల్, అంతమంచి మనసూ, అంత శాంతం కలది అంత అందమైనది. నాకు వదినే కాబోతూందంటే నాకెంత గర్వంగా వుందో చెప్పలేను, ఇద్దరూ ముచ్చటగా కలిసి వేదలకి సహాయం చేస్తూవుంటే....."

"ఆఁ ఆఁ!! అవు రా మా యణం, ఎంతైనా ఆ అమ్మాయి తగ చెల్లెలివి, అందులో కవయిత్రివికూడా!"

"కమల్! ఇంతకి నాకు ఆ విడని చూపించనేలేదు. నీమాటలు తప్ప" అన్నాడు మురళి నవ్వుతూ.

"ఆఁ చూద్దువు కాని సాయంకాలం తీసుకువస్తా. సరేనా? అయితే ఇక నేను వెళ్ళి వస్తా!" అంటూ లేచాడు డాక్టరు కమల్ బాబు.

"ఇంతకీ టిఫెన్ తినుకోవన్నమాట!" అన్నాడు మురళి కమల్ వైపు కోపముగా చూస్తూ. "సారీ! బ్రదర్, ఏమీ అనుకోవద్దు, ఇప్పుడెలినివచ్చానని చెప్పాగా ఇంకోసారి వచ్చినప్పుడు తినుకుంటా" అయితే నీతో నేను మాట్లాడను. అంటూ మొఖం అటు త్రిప్పుకుంది రత్న.

"ఓస్! నీకు కూడా కోపం వచ్చేసిందన్న మాట, అయితే తప్పదు," అంటూ టిఫెన్ తినటానికి సిద్ధమయ్యాడు డాక్టర్. నా పంతమే నెగ్గించుకున్నా తెలుసా! అన్నట్లు చూచింది కమల్ వైపు.

"కమల్! నే మారుకున్నా కానీ రత్న వూరుకోదు. ఏదో ఒక అస్త్రాన్ని ప్రయోగించి వాళ్ళను లొంగదీస్తుంది "అన్నాడు మురళి చెల్లెలివైపు చురుచూస్తూ" అదినా అదృష్టం. అంత ప్రేమ వున్న వాళ్ళుకూడా వుండాలిగా?"

"అయితే సాయంకాలం, కాబోయే వదినెగార్ని తీసుకు వస్తావుకదూ?" "తప్పకుండా. నీవడగటం నేను కాదనడం కూడానా?" అన్నాడు డాక్టర్ కమల్ ఆన్నా చెల్లెలినిచూచి నవ్వుతూ.

* * * *

ఆరోజు కమల్ బాబు వెళ్ళి, రేఖ స్నేహితులతో, కమల్ బాబు స్నేహితులతో, వచ్చి పొయ్యేవాళ్ళతో, వెళ్ళి వందిరి నిండి పోయింది. గొప్ప వాళ్ళ ఇళ్ళల్లో ఎలా జరగాలో అలాగే జరిగిపోయింది. ఆరోజునుండి డాక్టర్ కమల్ బాబూ, డాక్టర్ రేఖా దంపతులయ్యారు. వారు భార్యాభర్తలైనప్పటి నుండి కలిసిమెలిసి బీదలసేవ యింకా ఎక్కువగాచేయసాగారు, వారొక మేడకొని అందులో కాపరం పెట్టారు. చూడముచ్చటగా పుటుంబామేడ. మేడమీద ఒక రీడింగ్ రూం. ఒక బెడ్ రూం, ఒక లైబ్రరీ రూం నియమించుకున్నారు. రీడింగ్ రూంలో కమల్ బాబూ, రేఖా కలిసి తీయించుకున్న ఒక పెద్ద ఎన్లార్జిమెంట్ ఫొటో, క్రింది భాగాన ఒక కిచన్ రూం, ఒక స్టోర్ రూం, ఒక గ్యారేజ్ అమర్చారు. అప్పుడే హాస్పిటల్ నుంచి వచ్చిన కమల్, రేఖా టిఫెన్ కాఫీలు ముగించుకొని తోటలో కుర్చీలు వేసుకుని పిచ్చాపాటిమాట్లాడుకుంటున్నారు.

"ఏమండీ! రత్నా వాళ్ళకుకూడా మనింట్లో ఒక పోర్షన్‌లో ఉండమని చెప్పండి!" అంది రేఖ భర్తతో.

"రేఖా! నువ్వు తెలిసే అడుగుతున్నావా? వాళ్ళు కూటికి బీదవాళ్ళయినా గుణానికి బీదవాళ్ళు కాదు, ఇందుకు వాళ్ళొప్పుకోరనినీకూ తెలుసు తెలిసికూడా మనమడిగితే ఆ అన్నా చెల్లెలు బాధపడవచ్చు. వాళ్ళ మనసులు నవనీతమైనవి. కొద్ది బాధిలకుకూడా తట్టుకోలేరు." అంటూ కళ్ళుమూసుకుని మడత కుర్చీ వెనక్కి వాలాడు.

"క్షమించండి. నేనంతగా ఆలోచించలేదు, ఏదో తోడు నీడగా వుంటారని మాత్రమే అనుకున్నాను నిజమే మీరన్నది నిజమే. వాళ్ళంత మంచి మనసు కలవారిని నేనెక్కడా చూడలేదు. అది వాళ్ళనుకన్న తల్లిదండ్రుల అదృష్టం. కుటుంబ భారమంతా వాళ్ళ మీద పడ్డది, పాపం! వాళ్ళే మి చేయగలరు చిన్నవాళ్లు. ఆ తల్లి దండ్రులే వుంటే వాళ్ళకష్టాల్ని చూస్తూ వూరుకునే వాళ్ళా? అదొక కష్ట జీవితం. చిన్న తనంలోనే యిన్ని కష్టాలు, వాళ్ళ విధేయతతో తూకేశాళ్లు మాత్రమెవరు?" అంది అమిత బాధను వ్యక్తంచేస్తూ.

"మనం వాళ్ళను గురించి యింతగా బాధపడటం అంతా పూర్వజన్మలోని ఋణానుబంధమే అంతే"

"ఓ అన్నయ్యా వదినా తిరికగా కుంర్చున్నారే! ఇంకా ఎవరెవరికి ఆహ్వానం చేయాలా అని ఆలోచిస్తున్నారా!" అంటూ నవ్వుకుంటూవచ్చింది రత్న ప్రభ వెనకాలే మురళికూడా వచ్చాడు.

"అరే! మీరా! చెప్పాపెట్టకుండా వచ్చేశారే?" అంటూ పనివాణ్ణి పిలిచి రెండు కుర్చీలు వేయించాడు డాక్టర్ కమల్ బాబు.

"ఏమీ చెప్పేకారుపంపించేవాడివా?"

"నామీద నీకెందుకతకోపంరత్నా? నాయింటి ద్వారాలుమీకొరకుఎప్పుడూ తెరిచే వుంటాయ్. ఈ అన్న య్యా వదినా వున్నంత వరకూ. "ఓరేయ్! రత్నకు పెళ్లి చేసేయాలనుకుంటున్నాను, దీనిపోరు పడలేకుండాఉన్నా ఏమంటావ్?" అన్నాడు మురళి చెల్లెలివైపు చూస్తూ. "ఓ! బ్రహ్మాండమైన ప్లాన్, నేనూ ఆమోదిస్తున్నాను. నీవు వప్పుకునేటట్టయితే, ఆ బావగారిని కూడా నేనే తగినవాణ్ణిచూచిపెడతా." అన్నాడు నవ్వుతూ కమల్ బాబు.

"ఏమండోయ్! రత్న చిలిపిదయినా ఎంత తెలివిగలదో తెలుసా?" అంటూ మరదల్ని వెనకేసుకు వచ్చింది డాక్టర్ రేఖ.

అబ్బో! వదినా మరదళ్ళు ఒకటైనట్లున్నారు, అయితేమేము వోడిపోయినట్లే!"

"అదీ, అలారండి దారికి" అంటూ గలగల నవ్వేసింది రత్నప్రభ."రోజూ మనం యిలా సరదాగా వుండాలనుంది, కొద్ది సేపన్నా నవ్వుతూ వేలుతూవుంటే నన్నా హాయిగా ఉంటుంది" అన్నాడు మురళి.

అవునురా! నాకుకూడా యివ్వాళ చాలా సంతోషంగా వుంది, రోజూ యిలా కలుసుకుంటూ వుందాం, తరువాత రత్న ఎలాగో పెళ్లి చేసుకునివెళ్ళిపోతుంది, "అంతే" హో అన్నయ్యా! నేనసలు పెళ్లే చేసుకోను, నువ్వుముందు చేసుకో" అంది రత్న ముూతి ముడుచుకుని.

"అదేదీ కుదరదు మనదగ్గిర, ఈవేళ యిక్కడే భోజనంచేసి వెళ్ళాలి"అంటూ పట్టు పట్టారు భార్యా భర్తలిద్దరూ, తప్పదన్నట్టుగా భోజనంచేసి ఇంటికి బయలు దేరారు. వాళ్ళను సాగనంపటానికి కమల్ బాబూ, రేఖా, కొద్ది దూరందాకా వచ్చారు.

* * * *

రత్నప్రభకు ఒకలంజనీర్ తో పెళ్లయిపోయింది. అతనుకూడా చాలా మంచివాడు. అతనికి బొంబాయిలో ఉద్యోగం. మురళి పెళ్ళి చేసుకోలేదు, ఎందుకంటే ఇంకా చదువుకునే వాళ్ళున్నారు. అయితా అవచ్చే ఆవిడ ఎలాంటిదివస్తుందో, యిదంతా ఎందుకని ఎవరెన్ని చెప్పినా వప్పుకోలేదు. రత్నప్రభ అత్తగారింటికి కాలుపెట్టినప్పుడు ఆయేడ్పిన ఏడుపు జన్మలో మరపురాదు. అసలు పెళ్లేచేసుకోనంది, కానీ అన్న బ్రతిమిలాడి వప్పించాడు. కమల్ బాబూ, రేఖలకు కూడా దుఃఖమాగలేదు. అందరూ సెషన్ దాకా వచ్చారు, రత్న ప్రభ భర్తకూడా కళ్ళు చెమర్చినయ్. అతను మురళితో, బావా! రత్నను గురించి మీరేమీ బెంగ పెట్టుకోవద్దు, ఎప్పుడు చూడాలనుకుంటే అప్పుడు వంపిస్తా; అంటూ మురళికి ధైర్యం చెప్పాడు. ఒక ప్రక్క బాధగా వున్నప్పటికీ బావగారి మాటలు కొంత ధైర్యాన్నికలిగించాయ్; బావగారికి మనస్సులోనే కృతజ్ఞతలు చెప్పుకున్నాడు. పెద్దకూతతో రైలు కదిలింది. ఇక రత్న ముఖం చూడలేక ముఖమటు త్రిప్పుకున్నాడు కమల్ బాబు. అతని కళ్ళవెంట ధారాపాతంగా నీళ్ళు కారుతున్నాయ్, ఏనాటి అనుబంధమో అది! పెళ్లి అయితే ఒక గొడవ, కాకపోతే వేరొక గొడవ! రైలు కనుచూపు మేర దాటేవరకూ రత్నప్రభ చేతిరుమాలుఊపుతూనేవుంది. తిరుగు ముఖం పట్టారందరూ.

కాలచక్రంలో రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు దొర్లిపోతున్నాయ్, అట్లా వదిహేనేళ్ళు గడిచింది.

ఒకరోజు రత్నప్రభ తన కొడుకుతో బజారు వెళ్ళి వస్తున్నది. ఎదురుగా ఒకాయన వస్తున్నాడు. రత్న అతన్ని జాగ్రతగా పరిశీలించింది. ఎక్కడో చూచినట్లుంది ఆముఖం. అతనుకూడా రత్నప్రభను చూడగానే అదేస్థితిలో వున్నాడు. తర్వాత కొద్దిసేపటికి తేరుకుని, నేను గుర్తున్నానా? అన్నాడు నవ్వుతూ. అతను మారినా అతని నవ్వు మాత్రం మారనేలేదు! అదేనవటినవ్వు!!

"కమల్ అన్నయ్యా! నువ్వా? ఎంతగా మారిపోయావ్! నిన్ను నేనసలు గుర్తెపట్టలేదు: అంది కాస్త తెరుకుని."

"నువ్వు నన్ను గుర్తుపట్టలేకపోయినా నిన్ను నేను చూడగానే గుర్తుపట్టాను, మీ ఆయనా అంతా బాగున్నారా? ఏమిటి యిలా బయలు దేరావు ఎంతమంది పిల్లలు?" అంటూ గడగడా ప్రశ్నల వర్షం కురిపించాడు కమల్ బాబు.

"ముందు నాప్రశ్నలకు సమాధానం చెప్పు? వదినె బాగుందా? పిల్లలెంతమంది?"

ఆమాట వినగానే కమల్ బాబు ముఖం వివర్ణమయింది,